

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 241 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 11-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

### భవిష్యత్ తరాలకు ప్రపంచ స్థాయి నగరాన్ని అందించేందుకు

## "భారత్ ఫ్యూచర్ సిటీ" నిర్మాణం




**- ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి - భారత్ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (FCDA) భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**రంగారెడ్డి జిల్లా, జూన్ 10 (వన్‌నేషన్):** భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, రేపటి తరాల కోసం ఈ రోజే పునాదులు వేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే నగరాన్ని నిర్మించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం "భారత్ ఫ్యూచర్ సిటీ" అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.

బుధవారం రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (FCDA) నూతన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి గొప్ప చారిత్రక నేపథ్యం ఉందని, రెండు శతాబ్దాల క్రితం నగర విస్తరణతో హైదరాబాద్--సికింద్రాబాద్ జంట నగరాలుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్ కీలక కేంద్రంగా నిలుస్తోందని, రాష్ట్ర ఆదాయంలో గణనీయమైన వాటా ఈ ప్రాంతం నుంచే వస్తోందన్నారు. గతంలో నగరాభివృద్ధి కోసం తీసుకున్న దూరదృష్టి నిర్ణయాల ఫలితంగానే హైటెక్ సిటీ, అవుటర్ రింగ్ రోడ్డు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు

5లో

**- కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి పచ్చజెండా - అమరావతి అభివృద్ధిలో మరో కీలక ఘట్టం: సీఎం - కేంద్ర నిర్ణయం చరిత్రాత్మకం: పెమ్మసాని**




**గుంటూరు, జూన్ 10 (వన్‌నేషన్):** రాజధాని అమరావతిలో మరో కీలక ప్రాజెక్టు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీ తరహాలో ఇక్కడ కూడా కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి కేంద్రం ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ.2,534 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ బృహత్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర పబ్లిక్ వర్క్స్ విభాగం (సీపీడబ్ల్యూడీ) ఇటీవల ప్రతిపాదనలు పంపగా ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి నగరంగా రూపుదిద్దుకుం టున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ నగరంలో కేంద్రానికి సంబంధించిన అన్ని కార్యాలయాలను ఒకేచోటకు చేర్చేలా ఈ నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర కార్యాలయాల సముదాయం, గృహ నిర్మాణ సముదా యం రెండింటినీ కలిపి కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుగా కేంద్రం నిర్మిస్తోంది. కేంద్ర ప్రభుత్వ జనరల్ పూల్ కార్యాలయా న్ని 5.53 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఈ కార్యాలయంలో 2 బ్లాక్‌లు ఉన్నాయి. మొదటిది ప్లాట్ సీ-9లో జీ౦13 అంతస్తులతో (గ్రౌండ్ ఫ్లోర్ సేవల కోసం, 3 అంతస్తులు పోడియం పార్కింగ్, 10 అంతస్తులు కార్యాలయాల కోసం) కూడిన బ్లాక్ కాగా... మరొకటి ప్లాట్ సీ-8లో జీ౦10 అంతస్తు లతో(గ్రౌండ్ ఫ్లోర్ సేవల కోసం, 3అంతస్తులు పోడియం పార్కింగ్, 7 అంతస్తులు కార్యాలయాల కో సం) కూడిన బ్లాక్‌ను నిర్మిస్తారు. ఈ కార్యాలయాల్లో సుమారు 8 వేల మంది పనిచేసేందుకు వీలుంది. దాదాపు 1,800 ఈక్విలెంట్ కార్ స్పేస్(ఈసీఎస్) సామర్థ్యంతో పార్కింగ్ సదుపాయం కల్పిస్తారు. మొత్తం 23,25,000 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియాతో నిర్మించే ఈ కార్యాలయం కోసం కేంద్రం రూ. 1,299.08 కోట్లు కేటాయించింది. అందులో ఉద్యోగులు, సందర్శకుల అవసరాలను తీర్చడా నికి తగిన సౌకర్యాలు కల్పించనున్నారు. ఏటీఎంతో కూడిన బ్యాంకు, పోస్టాఫీస్, క్రెచ్, రిక్రియేషన్ రూమ్, మహిళలకు ప్రత్యేక గది, 100 మంది కూర్చునే సామర్థ్యంతో కాన్ఫరెన్స్ హాల్, 500 మంది కూర్చునే సామర్థ్యం గల మల్టీపర్పస్ హాల్, 4 క్యాంటీన్లు నిర్మిస్తారు.

## అయోధ్య నగర్‌లో ఆలయ భూముల ఆక్రమణ

**- అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి - డిప్యూటీ కమిషనర్‌కు బిజెపి నేత ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు**



**బోడుప్పల్ / జూన్ 11 /వన్ నేషన్ :** అయోధ్య నగర్‌లోదేవాదాయ శాఖకు చెందిన శ్రీ శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడం పట్ల బిజెపి పీఎంసీ ఈస్ట్ జోన్ అధ్యక్షులు జమ్ముల ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 51, 52, 53, 54 పరిధిలోని 500 గజాల ఆలయ భూమిని కాపాడాలని కోరుతూ, ఆయన బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ డి.శైలజ కి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "దేవుని స్థలాన్ని, సమాజం కోసం కేటాయించిన భూమిని స్వార్థ ప్రయోజనాల కోసం కబ్జా చేయడం దుర్మార్గం. అయోధ్య నగర్‌లో ఆలయ నిర్మాణం కోసం ఉద్దేశించిన సుమారు 500 గజాల స్థలాన్ని అక్రమార్కులు ఆక్రమించి, అక్రమంగా కట్టడాలను నిర్మిస్తున్నారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం," అని పేర్కొన్నారు. అధికారుల వద్ద తన నిరసనను వ్యక్తం చేస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: "ప్రస్తుతం జరుగు తున్న ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపి వేయాలి. ఆక్రమణకు



4లో

## పీర్జాదిగూడలో అధ్వాన్నంగా పారిశుధ్యం,మౌలిక వసతులు

**జోనల్ కమిషనర్‌కు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి వినతి...**



**పీర్జాదిగూడ, /జూన్ 11 /వన్ నేషన్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పారిశుధ్య సమస్యలు మరియు అంతర్గత రోడ్ల దుస్థితిపై మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయన నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకుల బృందం ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త (IAS) మరియు బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజలను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి వెంట మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆకుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా...

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పర్యటన లో భాగంగా పీర్జాదిగూడ, మేడిపల్లి, పర్వతాపురం ప్రాంతాల్లోని పలు బస్తీలను, కాలనీలను తాము స్వయంగా సందర్శించామని జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతు న్న ఇబ్బందులను

5లో

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.





9948222240

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

**ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి**

**PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 10 (వన్ నేషన్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , జవీజ ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులు మరియు ఎలక్ట్రికల్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని ్రూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగు తుంది అని, రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్దరణ చేపట్టడం జరిగినది అని అధికారులను PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను PAC చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని. ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకు వస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ్రూజ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై , నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ్రూజ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని్రూజ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ్రూజ చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని PAC చైర్మన్ గాంధీ. పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జవీజ ఇంజనీరింగ్ విభాగం అధికారులు జుజు గోవర్ధన్, AE సాయి యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జలమండలి DGM శ్రీనివాస్ రాజు,. ఎలక్ట్రికల్ DE శ్యామ్ నాయకులు ,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం

**-కార్మిక సంఘం బందుకు సంపూర్ణ మద్దతును ప్రకటించిన బీసీఐక్యవేదిక**



**మేడ్చల్ మల్కాజ్గిరి, జూన్ 10 (వన్ నేషన్):** కాప్రా మండలం జవహర్ నగర్ 10కీసర సర్కిల్ జవహర్ నగర్ లో అంబేద్కర్ చౌరస్తాలో భవన నిర్మాణ కార్మికుల సంఘం యొక్క బంద్ బుధవారం రోజున శాంతియుతంగా ప్రశాంతంగా బంద్ ను పాటించడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం తాపీ మేస్త్రులకు న్యాయం జరిగేలా చేపట్టిన ఈ బంద్ బీసీ ఐక్యవేదిక సంపూర్ణ మద్దతును ప్రకటించింది. అనంతరం బిసి ఐక్యవేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి చారి మాట్లాడుతూ జవహర్ నగర్ ఇంత పెద్దగా నిర్మాణం కావడానికి తాపీ మేస్త్రిల శ్రమ , వారి త్యాగం, అద్దాల మేడల వెనుక వారి కృషి ఎంతో ఉందని , తాపీ పట్టుకొని పనిచేయనిది ఎవరు కూడా నిర్మాణాలు చేయలేరని అన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు కొయ్యడా వెంకటేష్, మేస్త్రీల సంఘం అధ్యక్షులు చెన్నపురం యాదయ్య, ఆ సంఘ ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, కోశాధికారి, కోట్ల చెన్నారెడ్డి, బీసీ ఐక్యవేదిక నాయకులు, కోశాధికారి రేగోటి సురేష్, కార్యదర్శి మల్లేష్, నాగరాజ్ ఆచారి, రాజు యాదవ్, ప్రచార కార్యదర్శి రామ్ బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

# సోలిపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 10 (వన్ నేషన్):** సూర్యాపేట మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో బుదవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బీరవోలు వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, గ్రామ కార్యదర్శి చైతన్య, స్పెషల్ ఆఫీసర్ దశరథ్ పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ సమస్యల పరిష్కారంపై చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రజిత,నర్ర పరమేష్, ఈదుల మధుసూదన్, పోలెపాక సుజాత,గొట్టిపర్తి స్రవంతి, పావురాల నిర్మల హెడ్మాస్టర్ చంద్రునాయక్, అంగన్వాడీ టీచర్ బొడ్డు సరోజ తో పాటు వివిధ శాఖల అధికారులు జెల్ఎం శివకృష్ణ,ఏయన్ఎం జాన్సీ, దీవెనమ్మ, వెటర్నరీ సిబ్బంది నరేష్,జిపిఓ అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్ గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని అధికారులు తెలిపారు.

## మార్చి 2026 నాటికి నక్సల్ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించడం

# భారతదేశం అమలు చేసిన సమగ్ర వ్యూహం

**హైదరాబాద్, జూన్ 10 (వన్నేషన్):** మార్చి 2026 నాటికి నక్సల్ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించడం భారతదేశం అమలు చేసిన సమగ్ర వ్యూహం విజయాన్ని ప్రతిబింబిస్తుంది. భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరియు మాజీ మావోయిస్టు కేడర్ల పునరావాస కార్యక్రమాల సమన్వయంతో ఈ ఫలితం సాధ్యమైంది. భూమిపై మావోయిస్టు తిరుగుబాటు బలహీనపడినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని కార్యకర్తల సంస్థలు, ప్రచురణ వేదికలు, విద్యావేత్తలు మరియు సిద్ధాంతపరమైన వర్గాలు మావోయిస్టు కథనాలను అంతర్జాతీయ స్థాయిలో కొనసాగిస్తూ, ప్రోత్సహిస్తున్నాయి. యూరప్, ఉత్తర అమెరికా మరియు ఆసియాలో ఉన్న ఈ సంస్థలు తరచుగా ఆదివాసీలు, కార్మికులు మరియు అణగారిన వర్గాల పట్ల భారతదేశం అణచివేత విధానాలు అనుసరిస్తోందని చిత్రీకరిస్తాయి. అభివృద్ధి కార్యక్రమాలను దోపిడీగా, ఉగ్రవాద వ్యతిరేక చర్యలను ప్రభుత్వ హింసగా చూపిస్తూ మావోయిస్టు భావజాలానికి అనుకూలమైన కథనాలను ప్రచారం చేస్తాయి. డిజిటల్ వేదికలు, ప్రచార ఉద్యమాలు, కార్మిక సంఘాల నెట్వర్క్లు మరియు విద్యా చర్చల ద్వారా ఈ కథనాలకు అంతర్జాతీయ మద్దతు కూడగట్టే ప్రయత్నం జరుగుతోంది. ఈ వ్యాసం ప్రకారం, పోరాటం ఇప్పుడు సాయుధ తిరుగుబాటు నుండి సిద్ధాంతపరమైన మరియు సమాచార ఆధారిత పోరాటంగా మారింది. అందువల్ల, భద్రతా అప్రమత్తతను కొనసాగించడంతో పాటు, పారదర్శక సమాచార ప్రసారం, ఆధారాలతో కూడిన నివేదికలు మరియు ప్రపంచ వేదికలపై చురుకైన భాగస్వామ్యం ద్వారా తప్పుడు ప్రచారాలను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొని, నక్సల్ రహిత భారత లక్ష్యంతో సాధించిన విజయాలను దీర్ఘకాలికంగా కాపాడుకోవాలి.

# శ్రీశైలంలో భక్తిరంజకంగా 'నిత్య కళారాధన'

**అలరించిన కర్నూలు భజన మండలి**




**శ్రీశైల క్షేత్రం,శ్రీశైలం, జూన్ 10 (వన్ నేషన్):** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న 'ధర్మపథం' నిత్య కళారాధనలో భాగంగా బుధవారం క్షేత్రంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. కర్నూలుకు చెందిన 'శ్రీ చెన్నకేశవ భజన మండలి' బృందం బుధవారం రోజున సాయంత్రం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదికపై భక్తి సంగీత కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది.

### శివనామస్మరణతో మారుమోగిన మాడవీధులు

ఈ సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కళాకారులు నరసింహులు, శంకర్, శ్రీలత, శ్రీనివాసులు తదితరులు ఆలపించిన భక్తి గీతాలు,అష్టకాలు భక్తులను మైమరపించాయి.ప్రముఖ శివభక్తి పాటలు, స్తోత్రాల ఆలాపనలతో శ్రీశైల మాడవీధులు శివనామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమానికి బి.వి. రమణయ్య తబలా వాయిద్య సహకారం అందించగా,బి.జమ్మయ్య రిథమ్ పాడ్పై చక్కటి సంగీతాన్ని జోడించి భజన కార్యక్రమాన్ని మరింత రక్తికట్టించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన భజనలను దర్శనానికి వచ్చిన వేలాది మంది భక్తులు, స్థానికులు తిలకించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

### సంప్రదాయ కళల పరిరక్షణే ధ్యేయం

"శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు జరిగే నిత్య కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని, అలాగే అంతరించిపోతున్న ప్రాచీన సంప్రదాయ కళలను పరిరక్షించాలనే ఉన్నత ఆశయంతో దేవస్థానం ఈ 'ధర్మపథం' కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోంది."

# పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

## - కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచడం దారుణం -

## ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న



**ఎమ్మిగనూరు జూన్ 10 డికాసిమ్ (వన్ నేషన్ ప్రతినిధి):** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచడం దారుణమని,అలాగే పెంచిన నిత్యావసర ధరలను తగ్గించాలని ,ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు.సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్,డీజిల్ అత్యధిక ధరల పెనుభారంతో పాటు నిత్యావసర ధరలును నియంత్రించడంలో విఫలమైందని ఆరోపించారు. సామాన్య ప్రజలు కొనలేని స్థితిలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందాయని తెలిపారు.ఒక నెలలోపే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్, వంట గ్యాస్ ధరలు మూడు సార్లు పెంచడం సామాన్య ప్రజలకు కన్నీరు పెట్టిస్తుందని ఎద్దేవా చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే రాయితీలు మీద ఉన్న శ్రద్ధ,సామాన్య ప్రజలపై లేదని ఆరోపించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మద్యం అమ్మకాలపై పెట్టిన శ్రద్ధ ,నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంలో అలసత్వం వహిస్తున్నారని తెలిపారు.పేద,మధ్య తరగతి ప్రజలు పెరిగిన నిత్యావసర వస్తువులు ధరల వలన తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటునట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని అందరికి అందుబాటులో ఉండేలా,తక్షణమే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు హనుమంతు,నరసింహులు ,మునెప్ప, యూసుఫ్, రాఘవేంద్ర, అంజన్న తదితరులు పాల్గొన్నారు.ద

# 34వ వార్డులో త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి: సీపీఎం



**ఎమ్మిగనూరు జూన్ 10 (వన్ నేషన్ ప్రతినిధి):** ఎమ్మిగనూరు పట్టణంలోని 34వ వార్డులో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని లక్ష్మపేట సీపీఎం కమిటీ నాయకులు అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. గురు పులికానము ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉండగా, ఎమ్మిగనూరు చెరువులో కూడా నీటి నిల్వలు ఉన్నప్పటికీ ప్రజలకు సరిపడా త్రాగునీరు అందించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సరఫరా చేస్తున్న త్రాగునీటిలో బోర్ నీటిని కలిపి ఇవ్వడం సరైన విధానం కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 34వ వార్డులో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే లక్ష్మపేట పెద్దబావి వద్ద ఉన్న బోరును వెంటనే మరమ్మతులు చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బాలమ్మ లక్ష్మి రోజమ్మ బంగారమ్మ భాను రసూల్ బి వలి భాష పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గంజాయి రవాణా కేసులో ఆరుగురు అరెస్ట్..

## - 5 కిలో 340 గ్రా.గంజాయి స్వాధీనం..- రూరల్ సీఐ చిరంజీవి వెల్లడి..



**ఎమ్మిగనూరు జూన్ 10 డికాసిమ్ (వన్ నేషన్ ప్రతినిధి):** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలంలోని మిట్టసోమాపురం,పెద్దకొత్తిలి గ్రామాల్లో గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.వాహన తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా వెళ్తున్న వాహనాన్ని ఆపి సోదా చేయగా,5 కిలోల 340 గ్రాములు లభ్యమైంది.రూరల్ సీఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం ఎమ్మిగనూరుకు చెందిన షేక్ షాషా వలి,షేక్ చాంద్ బాషా,వడ్డే భీమేష్,మిట్టసోమాపురానికి చెందిన తిమ్మప్ప,పెద్దికొత్తిలికి చెందిన రాముడు,నాగార్జునలను గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని,ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మాదక ద్రవ్యాల రవాణా,విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు సీఐ వెల్లడించారు.సమావేశంలో ఎస్సైలు తిమ్మారెడ్డి,శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు

## జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినందుకు కృతజ్ఞత



**శేరిలింగంపల్లి, జూన్ 10 (వన్‌నేషన్):** తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని బుధవారం శేరిలింగంపల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో అరెకపూడి గాంధీని కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినందుకు ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. మియాపూర్ లో జరిగిన బహిరంగ సభలో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను తన ప్రసం గం ద్వారా వినిపించడంతోపాటు భూ కేటాయింపు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పిం చడంపై జర్నలిస్టు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. దీంతోపాటు శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉన్న కారణంగా చందానగర్ లో కేటాయించిన ఒక ఎకరా స్థలం పక్కనే ఖాళీగా ఉన్న మరో ఎకరా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు ఎమ్మెల్యే గాంధీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ విషయమై మరో ఎకరా కేటాయింపు కోసం ప్రభుత్వంతో మరోసారి చర్చించాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సహకారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. చందానగర్ లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన ఒక ఎకరం స్థలానికి సర్వే నిర్వహించాలని తహసీల్దార్ కు ఫోన్ చేసి సూచించారు. ఈ భూమి పక్కనే ఉన్న మరో ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. గతంలో సబ్ స్టేషన్ కోసం కేటాయించిన సదరు స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ ను మరో ప్రాంతానికి బదిలీ చేయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గాంధీని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఫైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్,అమృత్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్, జర్నలిస్టులు దేవేందర్ తదితరులు ఉన్నారు.

# కాలనీ సమస్యలు తీర్చాలంటూ ఎమ్మెల్యేకి వినతిపత్రం



**బాలాపూర్ జూన్ 10(వన్ నేషన్):** తమ కాలనీలో నెలకొన్న రోడ్డు సమస్యలను మరియు కాలనీలోని పార్కులు అభివృద్ధి చేయాలంటూ గుర్రం గూడా లోని శ్రీశ్రీ అవెన్యూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పొదిల గోవర్ధన్ ఆధ్వర్యంలో కాలనీవాసులంతా మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే తీర్చాలంటూ జోనల్ కమిషనర్ కి సూచించడం జరిగింది.

# హలో కామ్రేడ్ చలో కలెక్టరేట్



**యాదాద్రిజిల్లా: రామన్నపేట జూన్ 10 (వన్ నేషన్) :** నిత్యావసర వస్తువులతోపాటు గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని తాకుతున్నందులకు నిరసనగా బుధవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి రామన్నపేట మండల సిపిఐ పార్టీ నాయకులు తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, జిల్లా నాయకులు ఎర్ర రమేష్,ఊట్కూరి భగవంత,గంగాపురం యాదయ్య,రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య,గంగాపురం వెంకటయ్య,వీసం,గాలయ్య,ఊట్కూరు కృష్ణ,చిందం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్, జూన్ 10 (వన్‌నేషన్):** తెలంగాణ ఉద్యమ నాయకుడు మురళీధర్ దేశపాండే గారి ఆకాల మరణం తెలంగాణ ఉద్యమ సమాజానికి తీరని లోటు ఆయన మాట ఆయన శ్వాస తుధీ శ్వాస వరకు తెలంగాణ సమాజ శ్రేయస్సు కోరకే పని చెసింధి.ఒక మంచి ఉద్యమ నాయకుడు, మిత్రుడు, మార్గనిర్దేశకుడు, శ్రేయోభిలాషి ఇక బౌతికంగా లేడు అనే విషయం చాలా భాదగా ఉంది. ఇట్లు: ముప్పిడి ధనవంత్.

**Mohammed Aijaz MLA**
**musheerabad contestants**
**Social worker Hyderabad city**
**Telangana namaste**

# L&T కన్స్ట్రక్షన్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రక్త దానం మహా గొప్ప దానం**




హైదరాబాద్, జూన్ 10(వన్ నేషన్): L&T కన్స్ట్రక్షన్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఉ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆ సంస్థ యొక్క ఎం.కె నాయక్ గారి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ చైర్మన్ గారు శ్రీ లయన్ నటరాజ్ గారు, ఎాడు కన్స్ట్రక్షన్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ దీపక్ కుమార్ శర్మ గారు, జడ్చర్ల ప్యాటర్న్ మెంబర్ రామ్ రెడ్డి గారు, రెడ్ క్రాస్ వీ.జ మెంబర్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి. బాబుల్ రెడ్డి గారు హాజరు కావడం జరిగింది.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ గారు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రాణాలను తిరిగి తెచ్చే రక్తాన్ని దానంగా ఇవ్వడం మహా గొప్ప దానమని అన్నారు. తలసేమియా బాధితులు సజీవంగా ఉండాలంటే వారికి తరుచుగా రక్తం అందించాలని రక్తం ఇచ్చిన యువతను అభినందించడం జరిగింది.

L&T కన్స్ట్రక్షన్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ దీపక్ కుమార్ శర్మ గారు మాట్లాడుతూ రక్త దానమంటే ప్రాణ దానమని అన్నారు. ప్రాణాపాయ స్థితి లో ఉన్న వ్యక్తికి రక్తాన్ని అందించి అతని ప్రాణాలు నిలపడమే రక్తదానం గొప్పతమని అన్నారు. ఒకరు మరొకరికి ఇవ్వగలిగే అమూల్యమైన బహుమతుల్లో రక్తం ఒకటని అన్నారు. జడ్చర్ల ప్యాటర్న్ మెంబర్ రామ్ రెడ్డి & రెడ్ క్రాస్ వీ.జ మెంబర్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి. బాబుల్ రెడ్డి గారు మాట్లాడుతూ యువత రక్తదానం చేయడంలో ముందు ఉండాలని అన్నారు. తమ రక్తాన్ని దానం చేయడానికి ముందుకొచ్చే వ్యక్తులు నిజ జీవితంలో సూపర్ హీరోలని కొనియాడారు. ఈ రక్త దానం కార్యక్రమంలో అశోక్ కుమార్ గారు మేనేజర్, రమేష్ గారు అడ్మిన్ డిపార్ట్మెంట్, విజయ భాస్కర్ గారు ట్రైనర్, శ్రీమంత కుమార్ రాయి గారు ట్రైనర్, సతీష్ కుమార్ వార్డెన్, బండారి, రెడ్ క్రాస్ డాక్టర్ శ్రీకర్, టెక్నీషియన్లు కృష్ణవేణి, రాములు, స్టాఫ్ నర్స్ సునీత, పరుశురాం, ఆంజనేయులు, అశోక్, రెడ్ క్రాస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన టీజీఐఐసీ (TGIIC) ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

**ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, హాజరైన ఎం.డి శశాంక**




హైదరాబాద్, జూన్ 10(వన్ నేషన్): తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు (Sports Meet 2026) హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని చెప్పారు. క్రీడల ప్రధాన ఉద్దేశం కేవలం గెలవడం మాత్రమే కాదని, అందరూ కలిసికట్టుగా పాల్గొనడమే అసలైన విజయమని ఆమె పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత పెంచడానికి, స్నేహభావం చాటడానికిఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించడానికి ఈ పోటీలు తోడ్పడతాయని వివరించారు. క్రీడాకారులందరూ జట్టు స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా సంస్థకు చెందిన పురుష, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం తో స్టేడియం లో సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల పాటు సాగే ఈ మీట్‌లో అథ్లెటిక్స్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ మరియు లెమన్ స్పూన్ , స్విమ్మింగ్ వంటి పలు రకాల పోటీలలో పాటు చెస్ , క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అయోధ్యనగర్‌లో ఆలయ భూముల ఆక్రమణ

(1వ పేజీ తరువాయి)

గురైన ఈ భూమి ని దేవాదాయ శాఖ వెంటనే స్వాధీనం చేసుకుని, ఆలయ కమిటీకి అప్పగించాలి. నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వ భూమిని ఆక్రమించి న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి." కేవలం ఈ ఆలయ స్థలమే కాకుండా, కాలనీ పరిధిలోని పార్కులు మరియు ఖాళీ ప్రభుత్వ స్థలాలు కూడా అక్ర మార్కుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "కాలనీవాసుల సౌకర్యార్థం ఉన్న స్థలాలను, పార్కులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి కబ్జాకు గురి కాకుండా చూడాలి. ఆలయ భూమి విషయంలో అధికారు లు తక్షణమే స్పందించి, ఆక్రమణలను తొలగించకపోతే ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం," అని జమ్ముల ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.

# స్వర్ణకార యూనియన్ ఉచిత వైద్య శిబిరం


**-స్వర్ణకారులకు అనేక ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వ ఆదుకోవాలి -స్వర్ణకార యూనియన్ అధ్యక్షుడు కోండాజు ఆంజనేయులు చారి**




హైదరాబాద్, జూన్ 10(వన్ నేషన్): స్వర్ణకారులకు అనేక ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏర్పడుతున్న అనారోగ్య సమస్యలను తెలుసుకోవడంతో పాటు స్థానిక పేదలకు వైద్య శిబిరాన్ని అందించే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు స్వర్ణకార యూనియన్ అధ్యక్షుడు కోండాజు ఆంజనేయులు చారి, ప్రధాన కార్యదర్శి మహేశం వేణుగోపాల్ చారి అన్నారు. బుధవారం చార్మిమాస్ స్వర్ణకార యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. సంఘ సభ్యులతో పాటు 500 మంది పేదలు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార యూనియన్ కోశాధికారి కాసుల రాఘవేంద్రచారి, ప్రతినిధులు వర్ధన్ చారి, మధురి సుదకర్, నరేందర్, శ్రీనివాస్, రామాచారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా సాహితి బంధు పురస్కారమందుకున్న స్వర శ్రీ

**ఆనందం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు స్నేహితులు శ్రోతలు**



రాజమహేంద్రవరం, జూన్ 10(వన్ నేషన్): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఆవరణంలో శ్రీశ్రీ కళ వేదిక ఆధ్వర్యంలో ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీ పర్యటక శాఖ, సాంస్కృతిక శాఖ, సినీ ఫోటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ పాల్గొని కవులు ,కళాకారులకు అవార్డులు రివార్డులు ప్రధానం చేశారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ స్వర శ్రీ డాక్టర్ కొండలరావు గత దశాబ్దాలుగా తన గాత్రంతో ఇరు రాష్ట్రాలలోని శ్రోతలను ఎంతగానో అల్లరించారని అదేవిధంగా పాటలతో పాటుగా సామాజిక కార్యక్రమాలలో ఎంతో చురుగ్గా పాల్గొంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంటారని మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిని కొనియాడారు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ మహిళా చైర్మన్ ఈశ్వరి భూషణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ముఖ్యంగా స్వర శ్రీ డాక్టర్ కొండలరావు మంచి గాత్రమున్నవారని శ్రీ శ్రీ కళావేదిక సాంస్కృతిక శాఖ కన్వీనర్ గా ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువ ఆర్ట్స్ థియేటర్ అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణ మిమిక్రీ ఆర్టిస్ట్ జనార్ధన్ గాయకులు రాజశేఖర్, సాయి భాస్కర్ ,నాగలక్ష్మి, కవులు ,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలా పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ జూన్ 10(వన్ నేషన్): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్, మీర్‌పేట్ డివిజన్‌లో ఉన్న మిథిలా నగర్‌లో కొనసాగుతున్న ఎస్ఎన్‌డీపీ నాలా అభివృద్ధి పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు సూచించారు. నాలా పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టిని తొలగించి వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుదాం



**బాలాపూర్ జూన్ 10(వన్ నేషన్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీలో పర్యటించనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుదామని మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ తెలిపారు. అత్యాధునిక వసతులతో నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ స్కిల్ యూనివర్సిటీ భవనాలను బుధవారం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని నాయకులకు కార్యకర్తలకు వల్లపు సుభాన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ములుగు,జూన్10 (వన్ నేషన్) :** ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా డీఈవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి దోపిడీ చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ విద్యా సదుపాయాలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు,రాజకుమార్,నారా దిలీప్, కుమార్, ప్రవీణ్, నవీన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గవ్వ శ్యాంసుందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నాగోల్,జూన్10 (వన్ నేషన్) :** తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గవ్వ శ్యాం సుందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు జి యస్ ఐ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దెల వినయ్ కుమార్, కొత్తపల్లి లింగరాజు ఆధ్వర్యంలో నాగోల్ సాయి నగర్ లోని నాగార్జున స్కూల్ చౌరస్తా దగ్గర ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ కార్యవర్గ సభ్యులు, పలు కాలనీలవాసులు గవ్వ శ్యాంసుందర్ రెడ్డి గారి చేత కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు గవ్వ శ్యాంసుందర్ రెడ్డి ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాజకీయంలో ఇంకా మరింత ఉన్నత స్థానాన్ని అధిరోహించి ప్రజాసేవకు అంకితం కావలసిందిగా కోరారు. అనంతరం గవ్వ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ ఆదరభిమానాలు నాపై ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరారు.

# హస్తినపురంలో ఘనంగా రెయిన్బో స్టూడియో ప్రారంభోత్సవం





**హస్తినాపురం,జూన్10 (వన్ నేషన్):** హస్తినాపురం పాయినీర్ హాస్పిటల్స్ ఎదురుగా ప్రొప్రైటర్ జాన్సన్ నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్బో స్టూడియో మంగళవారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ జాన్సన్ మాట్లాడుతూ మా వద్ద కర్టన్స్, వాల్ పేపర్స్, రిమోట్ బ్లైండ్స్, కార్పెట్స్, డోర్ మాట్స్, ఆర్టిఫిషల్ గ్రాస్ మంచి క్వాలిటీతో అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. ఇవన్నీ కలకత్తా నుండి వస్తాయని అన్నారు. మాకు ఇందులో 20 ఏళ్ల అనుభవం ఉందని అన్నారు. ఆన్లైన్లో ఏమైనా ఇలాంటివి కొనుగోలు చేస్తే ఆ తర్వాత వాళ్ళు ఎవరు పట్టించుకోరు కానీ మేము సేల్ చేసిన తర్వాత అందులో ఏమైనా సమస్యలు వస్తే ఇంటికి వచ్చి మరి సర్వీస్ చేస్తామని అన్నారు. కావున ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9154909125 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**మల్కాజిగిరి,జూన్10 (వన్ నేషన్) ::** పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సఫిల్ కూడా చౌరస్తాలో రెండు నెలలుగా






చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఇవాళటితో ముగిసింది. ముఖ్యఅతిథిగా మైనంపల్లి శివాంక్ హాజరయ్యారు.

# దేశ సేవలో 4399 రోజుల సుదీర్ఘ ప్రస్థానం

## ప్రధాని మోడీ రికార్డుపై ప్రశం సలు కురిపించిన డాక్టర్ భాస్కర్ రావు కానతల



**హైదరాబాద్ / జూన్ 10 /వన్ నేషన్:** దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 4399 రోజుల సుదీర్ఘ పాలన ను పూర్తి చేసు కుని, భారత ప్రజాస్వామ్య చరిత్రలో సరి కొత్త రికార్డును నెలకొల్పారని భారతీయ జనతా పార్టీ నేత, మెడికల్ వింగ్ తాజా మాజీ రాష్ట్ర కో-కన్వీనర్ డాక్టర్ భాస్కర్ రావు కానతల పేర్కొన్నారు. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించు కుని ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనపై ప్రశంసల జల్లు కురిపించారు. గడచిన 4399 రోజులుగా ప్రధాని మోడీ ఏమాత్రం అలసట లేకుండా, నిరంతరం దేశ ప్రగతి కోసం అంకిత భావంతో పనిచేస్తు న్నారని డాక్టర్ భాస్కర్ రావు కొనియాడారు. కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, ఒక దేశ సేవకుడిగా ఆయన చేపట్టిన సంస్కరణ లు, సామాన్య ప్రజల జీవితా ల్లో తెచ్చిన మార్పులు అసా ధార ణమని వ్యాఖ్యానించారు. పేదరికం లేని భారతావని నిర్మాణం కోసం, మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆయన చేస్తున్న కృషికి ఈ రికార్డు ఒక నిదర్శనమని ఆయన అభివర్ణించారు. అంతర్జాతీయ వేదిక లపై భారత దేశ ప్రతిష్టను నభూతో నభవిష్యతి అన్న రీతిలో పెంచిన ఘనత ప్రధాని మోడీదే నని, దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోని అగ్రగామి దేశాల సరసన నిలబెట్టడంలో ఆయన విజన్ ఎంతో కీలకమని డాక్టర్ భాస్కర్ రావు విశ్లేషించారు. అవినీతికి తావు లేని, పారదర్శకమైన పాలన అందించడం వల్లే నేడు దేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం 'వికసిత్ భారత్' లక్ష్యం వైపు వేగంగా అడుగు లు వేస్తోందని, రాబోయే రోజుల్లో దేశం మరింత శక్తివంతంగా మారుతుందని డాక్టర్ భాస్కర్ రావు కానతల ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ అరుదైన రికార్డు ను సాధించిన ప్రధాని మోడీ కి ఆయన ప్రత్యే క అభినందనలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో దేశం ఇలాగే ముందుకు సాగాలని భాస్కర్‌రావు కనతాల ఆకాంక్షించారు.

# పీర్జాదిగూడలో అధ్వాన్నంగా పారిశుద్ధ్యం,మౌలిక వసతులు

(1వ పేజీ తరువాయి)

గమనించా మని, ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ లోపించడం వల్ల కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమల బెడద అధికమైందని అధికారులకు వివరించారు. ఈ దుస్థితి వల్ల వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రధాన రహదారుల శుభ్రత కోసం ఆధునిక రోడ్ స్వీపింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవాలని, తద్వారా పారిశుద్ధ్య సిబ్బందిని అంతర్గత కాలనీల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించేలా చూడాలని ఆయన కోరారు. అలాగే, గతంలో ప్రతి కార్మికుడికి ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని బాధ్యతగా అప్పగించే పద్ధతి ఉండేదని, దానిని తిరిగి అమలు చేస్తే పారిశుద్ధ్య పనుల్లో జవాబుదారీతనం పెరుగుతుందని సూచించారు. పీర్జాదిగూడ గుట్ట ప్రాంతంలోని ఇరుకైన గల్లీల్లో కనీసం నడవడానికి వీలు లేని విధంగా రోడ్లు దెబ్బతిన్నాయ ని మాజీ మేయర్ వాపోయా రు. వర్షాలు కురిసినప్పుడు మట్టి కొట్టుకుపోయి గుంతలు ఏర్పడుతున్నాయని, దీనివల్ల వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. కావున, వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, అవసరమై న చోట సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తమ హయాంలోనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, మంచినీటి పైప్‌లైన్లు వంటి మౌలిక వసతులను కల్పించి నగర అభివృద్ధికి కృషి చేశామని జక్క వెంకట్ రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించి, ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి పెద్దపీట వేయాలని ఆయన జోనల్ కమిషనర్‌ను కోరారు. తమ విజ్ఞప్తిపై అధికారులు సానుకూలంగా స్పందించి, తక్షణమే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# "భారత్ ఫ్యూచర్ సిటీ" నిర్మాణం

(1వ పేజీ తరువాయి)



రూపుదిద్దుకుని లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయని తెలిపారు. 1908 మూసీ వరదల అనంతరం నగర రక్షణ కోసం చేపట్టిన నిర్మాణాలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ వంటి వ్యూహాత్మక అభివృద్ధి చర్యలు నగర ప్రగతికి పునాది వేశాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి దిక్సూచిగా నిలిచే విధంగా, ఆధునిక మౌలిక సదుపాయాలు, పర్యావరణ హిత ప్రణాళికలు, సాంకేతిక ఆధారిత అభివృద్ధితో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్, వరదలు, పట్టణ విస్తరణ వంటి సవాళ్లకు శాశ్వత పరిష్కారాలు అందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాల సందర్భంగా ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నగర మౌలిక వసతులను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ముఖ్యమంత్రి, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాజేంద్రనగర్, కూకట్‌పల్లి నల్ల చెరువు, అంబర్‌పేట్ బతుకమ్మ కుంట వంటి జలవనరులను పునరుద్ధరించినట్లు వివరించారు. "లేక్ ఎకానమీ" భావనతో చెరువులను అభివృద్ధి చేసి స్థానిక మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కాలుష్యరహిత, సుస్థిర అభివృద్ధి నమూనాగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గ్రీన్ ఫార్మా, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (GCC\T), ఐటీ రంగ సంస్థలతో పాటు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోని గ్రామాలను సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగం చేస్తున్నామని, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక సదుపాయాలతో ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ పెట్టుబడుల



కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హాజరైన శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్,డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్,ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్,నవీన్ యాదవ్,మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ,రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.